# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 01-03-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు జిల్లాలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పాల్గొంటారు.**
2. **సైన్స్ ప్రదర్శన వల్ల విద్యార్థులు, యువతకు దేశరక్షణ పట్ల అవగాహన కలుగుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**
3. **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.**
4. **తెలంగాణలోని వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.**
5. **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.**
6. **ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.**

=========================

ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు పర్యటిస్తారు. గంగాధర నెల్లూరు మండలంలో జరిగే ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈ ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుంది.

-------------------------

దేశంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రక్షణ రంగంలోనూ అనేక మార్పులు తీసుకొస్తోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిన్న హైదరాబాద్‌లోని డీఆర్‌డీవో విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన ప్రదర్శనకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో రక్షణమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలకపాత్ర అని, అందుకనుగుణంగా కొత్త ఆవిష్కరణలను చేపటాలని పిలుపునిచ్చారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ సైన్స్ ప్రదర్శన వల్ల విద్యార్థులు, యువతకు దేశరక్షణ పట్ల అవగాహన కలుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొంటూ,...

..వాయిస్..36 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.. గుంటూరు ఛానల్ అభివృద్ధికి బడ్జెట్‌లో 300 కోట్ల రూపాయలు కేటాయించటం హర్షణీయమన్నారు. ఛానల్ ఆధునీకరణ ప్రత్తిపాడు, పర్చూరు, చిలకలూరిపేట నియోజక వర్గాలలో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్రమంత్రి వివరిస్తూ...

..వాయిస్ ...32 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా లేవని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..... ఆ పార్టీ శాసన మండలి సభ్యులు బొత్స సత్యనారాయణ విమర్శించారు. అమరావతిలో ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతులు, మహిళలు - యువత అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని.. పథకాలను అమలుచేయడానికి ప్రభుత్వం సరిపడా కేటాయింపులు చేయలేదని ఆయన విమర్శించారు.

---------------------------

తెలంగాణలోని వరంగల్ జిల్లా మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు విమానాశ్రయం కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో విమానాశ్రయం పనులు వేగవంతమవుతాయన్నారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2025-26 ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అమరావతిలోని శాసనసభ ప్రాంగణం వద్ద ఆయన నిన్న పాత్రికేయులతో మాట్లాడుతూ... ఆరోగ్యశాఖకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని.. మొత్తం బడ్జెట్‌లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారని చెప్పారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారని మంత్రి తెలియజేస్తూ....

వాయిస్:...27 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమౌతున్నాయి ఈరోజు నుంచి ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈరోజు

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు, మూడో తేదీన ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈరోజు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో భాగంగా సెకండ్ లాంగ్వేజ్ పేపర్ – 2 పరీక్ష జరుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ పరీక్షలకు అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు, విజయవాడలోని డీఐఈవో కార్యాలయాలకు అనుసంధానం చేశారు. కాగా తెలంగాణాలో ఈనెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి.

---------------------------

తెలంగాణలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ –ఎస్ఎల్బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిన్న నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సొరంగంలో సహయక చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదం జరిగినప్పుడు పనులు చేపట్టిన సంస్థ ప్రతినిధులు సకాలంలో కార్మికులను అప్రమత్తం చేసి రక్షించారని మంత్రి పేర్కొంటూ....

...వాయిస్..28 సెకన్లు

---------------------------

తెలంగాణాలోని యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈరోజు నుంచి ప్రారంభంకానున్నాయి. 11 రోజుల పాటు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామని.. ప్రత్యేకంగా సాంస్కృతికోత్సవాలకు రూపకల్పన చేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి భాస్కర్‌రావు తెలిపారు. ఈ నెల 7న ఎదుర్కోలు వేడుక, 8వ తేదీ రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 9న దివ్యవిమాన రథోత్సవం నిర్వహిస్తారని తెలిపారు. 11న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

కాగా యాదగిరిగుట్టకు వచ్చే భక్తుల సౌకర్యార్థం యాదాద్రి రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ పథకం కింద 24.45 కోట్ల రూపాయలతో పునరాభివృద్ధి చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. పాత రైల్వే స్టేషన్ స్థానంలో విశాలమైన నూతన భవనం, ప్లాట్‌ఫారాలను నిర్మిస్తున్నట్లు నిన్న ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

=====================